www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
020 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## బోడుప్పల్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**అదును చూసి నిర్మాణాలు చేపడుతున్న అక్రమ దారులు**

3



### గజ్జల నగేష్ కు కంటోన్మెంట్ నియోజకవర్గ బాధ్యతలు

సికింద్రాబాద్ కంటోన్మెంట్,తెలంగాణ లో తెరాస ఉద్యమ పార్టీ గా ఆవిర్భవించినప్పటి నుంచి గులాబీ బాస్ వెంటే ఉంటూ.. ఉద్యమం లో కీలక భూమిక పోషించిన, ఉద్యమకారుడు ప్రస్తుత బేవరేజ్ కార్పొరేషన్ చేర్మెన్ గజ్జల నగేష్

3



### బాబుకి బెయిల్ తో తెలుగు తమ్ముళ్ల సంబురాలు

చంద్రబాబుకి బెయిల్ మంజూరుతో బోడుప్పల్ లో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అబరాన్నంటాయి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ 53రోజుల తర్వాత రాజమండ్రి

3



### బిజెపికి ప్రఫూల్ రాంరెడ్డి రాజీనామా

యోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ప్రఫూల్ రాంరెడ్డి బిజెపి పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుధవారం చిక్కడపల్లిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్

3



# ముస్లింల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

**సొంత నిధులతో 100కు పైగా మసీదులు, ఆశుర్ ఖనాలు, దర్గాల నిర్మాణం**

- ప్రగతి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఘనవిజయాన్ని అందించండి
- జిన్నారం, గుమ్మడిదల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీల సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్
- భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలిగిన పార్టీ నాయకులు

**పటాన్ చెరు-విశాలభారతి :**

76 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేసి, వారి జీవితాల్లో నవ శకానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిన్నారం, గుమ్మడిదల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీల సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. 65 సంవత్సరాలు పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపిలు మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన దాఖలాలు లేవన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయించడంతో పాటు పూర్తి పారదర్శకతతో పథకాలు రూపొందించారని తెలిపారు. ప్రధానంగా ఆడపిల్లల వివాహాలు పేద వాళ్లకు భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో

..మిగతా |2| లో



## సిక్స్ గ్యారెంటీస్‌తో ప్రజల గుండె తలుపుతట్టాం

**ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ**

**షాద్ నగర్,విశాలభారతి:** తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరీ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ఇంటింటి ప్రచారంతో ప్రజల గుండె తలుపు తట్టామని,ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ అని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సి.భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కర్ణాకర్

..మిగతా |2| లో



## కలెక్టరేట్ ఉద్యోగికి ఉస్మానియా డాక్టరేట్

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ సమక్ష్యంలో 83 వ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఉస్మానియా యూనివర్సిటి గౌరవ డాక్టరేట్ ని పి.అరుణ్ జంజాల్ సామాజిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. శిక్షణా కార్యక్రమాల ద్వారా మానవ వనరుల నిర్వహణ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయతి రాజ్ యొక్క సామాజిక

..మిగతా |2| లో





# ముస్లింల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

- **సొంత నిధులతో 100కు పైగా మసీదులు, ఆశుర్ ఖనాలు, దర్గాల నిర్మాణం**
- **ప్రగతి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఘనవిజయాన్ని అందించండి**
- **జిన్నారం, గుమ్మడిదల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీల సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్**
- **భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలిగిన పార్టీ నాయకులు**

**పటాన్ చెరువిశాలభారతి :** 76 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేసి, వారి జీవితాల్లో నవ శకానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిన్నారం, గుమ్మడిదల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీల సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. 65 సంవత్సరాలు పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపిలు మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన దాఖలాలు లేవన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయించడంతో పాటు పూర్తి పారదర్శకతతో పథకాలు రూపొందించారని తెలిపారు. ప్రధానంగా ఆడపిల్లల వివాహాలు పేదవాళ్లకు భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారని తెలిపారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 200 పైగా మైనార్టీ గురుకులాలను ప్రారంభించి విద్యార్థి దశనుండే అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరిగిందని తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి నిధులు అందిస్తూ ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 100కు పైగా మసీదులు ఆశిర్ఖానాలు ఈద్గాలు నిర్మించడంతోపాటు మైనార్టీ ఫంక్షన్ హాళ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. అనంతరం గుమ్మడిదలలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళీ, ప్రభాకర్ రెడ్డి, శంకర్, మైనారిటీ విభాగం మండలాల అధ్యక్షులు గౌస్, ఖదీర్, మెరాజ్ ఖాన్, మోయిన్, పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, మైనార్టీ మత పెద్దలు, పాల్గొన్నారు.





# కలెక్టరేట్ ఉద్యోగికి ఉస్మానియా డాక్టరేట్



**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ సమక్ష్యంలో 83 వ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఉస్మానియా యూనివర్సిటి గౌరవ డాక్టరేట్ ని పి.అరుణ్ జంజాల్ సామాజిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. శిక్షణా కార్యక్రమాల ద్వారా మానవ వనరుల నిర్వహణ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ & పంచాయతి రాజ్ యొక్క సామాజిక శాస్త్ర అధ్యయనం ప్రొఫెసర్. డా.పుష్పా మేరీ రాణి సోషియాలజీ విభాగం ఉస్మానియా యూనివర్సిటీ, మార్గదర్శకత్వంలో పరిశోధనలు చేశారు ఈమేరకు ఉస్మానియా యూనివర్సిటి వీసీ డి.రవీందర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ( మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖ ) అధికారి మరియు సహా ఉద్యోగులు అభినందించారు.



## గడప గడపకు విస్తృత ప్రచారం నిర్వహించిన
# డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ లో గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చామకూర మల్లారెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది.





# సిక్స్ గ్యారెంటీస్ తో ప్రజల గుండె తలుపుతట్టాం

**ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ.**

**షాద్ నగర్,విశాలభారతి:** తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరీ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ఇంటింటి ప్రచారంతో ప్రజల గుండె తలుపు తట్టామని,ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ అని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సి.భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కర్ణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి, తొమ్మిదిరేకుల గ్రామాలలో ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో వ్యయ ప్రయాసలను తట్టుకొని కూడా కాంగ్రెస్ జెండాను భుజానికి ఎత్తుకున్నారు. వారి కష్టం వృధా కాదని, ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా ఆపడం ఎవరితరం కాదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అన్ని కష్టాలే ఎదురవుతున్నాయన్నారు.గత 9సంవత్సరాల నుండి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికి కూడా ఒక కొత్త రేషన్ కార్డు గానీ ఒక కొత్త పెన్షన్ గాని ఇచ్చిన దాఖలాలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఇచ్చిన భూములు గుంజుకుంటున్నారని, ఉండడానికి ఇల్లు లేక బాధపడుతున్నారని, సరియైన ఉద్యోగాలు లేక ఇండ్లలో కూర్చొని ఏ పని పాట లేక డిప్రెషన్ కు లోన అవుతున్నారని,చదువుకున్న యువత ఏం చేయాలో అర్థం కాక మద్యానికి బానిస అవుతున్నారన్నారు. ప్రతి నెల విద్యుత్తు బిల్లులు చెల్లించలేక అవస్థలు పడుతున్నారని, గ్యాస్ ధరలు పెరిగి కట్టెలు తెచ్చుకొని వండుకుంటున్నామని, ఏదైనా రోగం వస్తే డబ్బులు లేక హాస్పిటల్స్ కి వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నామని, పంట నష్టం వస్తే ఆదుకునే నాయకులు లేరని ప్రజలు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారని వారు అన్నారు. ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను స్వాగతిస్తున్నారన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని వారు తెలిపారు.ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు బద్క మలయ్య, వెంకట్ రెడ్డి,లాలమెని చంద్రయ్య,పోగుల నర్సింహులు,నిరంజన్, గోస్క కృష్ణయ్య, నందునాయక్, ముత్యాలు,రాజేందర్,రామకృష్ణ,హరీశ్, ప్రవీణ్, శ్రీను,కొత్తరమేష్,యాదయ్య, శ్రీశైలం, వజీర్, చెన్నయ్య,కొత్త జంగయ్య, మహేష్,జంగయ్య, కందన శివయ్య,సుభాన్ రెడ్డి,శివలింగం,రాములు, సత్తయ్య,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# 'మంచిరెడ్డిని గెలిపిస్తాం'

**తుర్కయంజాల్, విశాలభారతి:**ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుకోసం కార్యకర్తల ప్రచారం జోరందుకుంది. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులోని ఇందిరమ్మనగర్, సాయినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు గుండ్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ఎంతో సహకరించారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అడగ్గానే మిషన్ భగీరథ మంచినీరు అందించారని, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించారన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకటేశ్, కో ఆప్షన్ సభ్యులు కాకుమాను చిన్నయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఎక్కడకు వెళ్లినా బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందడం వల్ల కేసీఆర్‌కు మరోసారి ప్రజలు పట్టం కట్టబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌని రాజుగౌడ్, నర్రపాండు, వెంకటేశ్, శ్రీకాంత్‌చారి, వినోద్‌గౌడ్, సరిత, నర్సింహులు, వెంకటేశ్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, నవీన్, మాడ్గుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బాబుకి బెయిల్‌తో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

**మీఠాయి పంచుతున్న వాసునూరి సన్ని,కార్యకర్తలు**

**మేడిపల్లి,విశాలభారతి:** చంద్రబాబుకి బెయిల్ మంజూరుతో బోడుప్పల్ లో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అబరాన్నంటాయి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ 53రోజుల తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్ పై విడుదలైన సందర్భంగా వాసునూరి సన్నీ అధ్వ ర్యంలో బోడుప్పల్ టిడిపి కార్యాలయం ఎదుట టపాసులు పెలుస్తు స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్త పరచారు. ఈ సందర్భంగా బోడుప్పల్ టిడిపి అధ్యక్షులు వసునూరి సన్నీ మాట్లాడుతూ అక్రమంగా చంద్రబాబుని అరెస్ట్ చెసారని బెయిలు మంజూరై విడుదల అయ్యినందుకు ఎంతో ఆనందంగా ఉందని బోడుప్పల్ లో టిడిపి కార్యాలయం వద్ద టపాసులు పెలుస్తు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర రైతు నాయకులు ఎండీ. యాసిన్,శ్రీకాంత్, వెంకటేష్ , శివ,ఎన్ టీ అర్, పాషా , కిట్టు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.







# గజ్జల నగేష్ కు కంటోన్మెంట్ నియోజకవర్గ బాధ్యతలు

**మంత్రి తలసాని స్థానం లో ఉద్యమ నేత, గులాబీ బాస్ నిర్ణయం**

సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి: సికింద్రాబాద్ కంటోన్మెంట్,తెలంగాణ లో తెరాస ఉద్యమ పార్టీ గా ఆవిర్భవించినప్పటి నుంచి గులాబీ బాస్ వెంటే ఉంటూ..ఉద్యమం లో కీలక భూమిక పోషించిన, ఉద్యమకారుడు ప్రస్తుత బేవరేజ్ కార్పొరేషన్ చేర్మెన్ గజ్జల నగేష్..సికింద్రాబాద్ సీయన్టీ ప్రజానికానికి ఉద్యమ నేత గజ్జెల నగేష్‌సూపరిచితులు.ఉద్యమ సమయం లో అహర్నిశలు కష్టపడుతు,తెలంగాణ సాధానపోరాటం లో ఆయన పాత్ర వెల్లకట్టలేనిది. ఆయన సేవలను గుర్తించి 2015 సార్వత్రిక ఎన్నికల్లో తెరాస అధ్యక్షులు కే చంద్రశేఖర్ రావు కంటోన్మెంట్ నుంచి పోటీ చేయాలని టికెట్ ఇచ్చి బీ ఫారం అందించి, ఆశీర్వదిచడం తో, దివంగత నేత ఎంఎల్ఏ సాయన్న చేతి లో స్వల్ప మెజారిటీ తో ఓటమిని చవిచూసాడు. ప్రస్తుతం పశు సంవర్ధక సినిమాటోగ్రాఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సిఫార్సు తో దివంగత నేత సాయన్న తనయురాలు కు బీ ఆర్ ఎస్ పార్టీ టికెట్ కేటాయించడం, అలాగే నియోజకవర్గ ఇంచార్జి గా బాధ్యతలు చేపట్టిన మంత్రి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సనత్ నగర్ నియోజకవర్గం లో ప్రచారం ముమ్మరం చేస్తూ కంటోన్మెంట్ నియోజకవర్గం కు న్యాయం చేయలేక పోతున్నా ని పార్టీ పెద్దల తో చర్చించిన అనంతరం గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని గజ్జల నగేష్‌కు ఇంచార్జి బాధ్యతలు చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో లో బోర్డు పరిధిలో లో ఉన్నా ఆరో వార్డు లో వాహిని నాగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడు గులాబీ బాస్ ఆదేశాల మేరకు ఇంచార్జి బాధ్యతలి స్వీకరించిన్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ కంటి న్మెంట్ నియోజకవర్గం లో ఎనిమిది వార్డ్ లు ఒక మొండా డివిజన్ ప్రచారం ముమ్మరం చేస్తూ కే క్షేత్ర స్థాయి లో సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలుకు వివరిష్టమని గంతాపతంగా తెలిపారు. అదేకకా అభ్యర్థి లాస్య నండిత నా సోదరి అంటూ ఎటువంటి విబేధాల కు తావులేకుండా స్థానిక నేతల్ని కలుపుకుంటూ భారీ మెజారిటీ తో సీఎం కెసిఆర్ మంత్రి కే టీ ఆర్ కి కానుకగా ఇస్తాని స్పష్టం చేశారు.

**అన్నా చెల్లెల్ల ప్రచారం**

నియోజకవర్గం పరిధిలో లో ఉన్నా మూడో వార్డ్ కు చెందిన మాడ్ ఫోర్డ్ హోర్ట్స్ నుంచి ప్రచారంనిన్న మొదలు పెట్టిన బేవరెజెస్ ఛైర్మెన్ గజ్జల నగేష్, అభ్యర్థి లాస్య నందిత స్థానిక నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఓటర్ల కు సంక్షేమపథకాలను వివరించారు. సీఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి ని చూసిన, దివంగత నేత సాయన్న ను చూసిన మీ ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమం లో అనిత ప్రభాకర్,సీనియర్ నాయకురాలు నివేదిత, పర్శరాములు,అశోక్,చిన్న, సూరి,శేఖర్, నవీన్, సాధిక్, శంకర్, గజ్జల గోపాల్, బాలరాజ్, సునీల్, రాకేష్,ప్రకాష్, త్యాగరాజ్, సంధ్య, సబితా, స్వప్న, గాయత్రి, కలవ,రేణుక, పోచమ్మ, ఐలమ్మ, ప్రమీల,అంజి బాయ్,ఎల్లబాయ్ ఇతరుల పాల్గొన్నారు.



# బోడుప్పల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- **అదును చూసి నిర్మాణాలు చేపడుతున్న అక్రమ దారులు**
- **నేలమట్టం చేసిన తహసిల్దార్ హసీనా**




**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం బోడుప్పల్ లో అక్రమ నిర్మాణాలపై మేడిపల్లి ఎమ్మార్వో హసీన కోరడా జులాయించారు, ఒక పక్క ఎన్నికల సమయం కావడంతో అదికారులు అందరు బిజి ఉండటం గమనించిన అక్రమ దారులు ఎవరు అడ్డుకుంటారులే అనుకున్నారో ఎమో త్వరత్వరిగా నిర్మాణాలు చేపట్టారు. అట్టి నిర్మాణాలు బోడుప్పల్ సర్వే నంబర్ 260 లో 3 బెస్మేంట్ నెలమట్టం చెసామని, అలానె బోడుప్పల్ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని తొలగించామని ,అక్రమ నిర్మాణాలను ఉపేక్షంచేది లేదని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మేడిపల్లి తహసీల్దర్ హసీన హెచ్చరించారు.



# చాడ సురేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగన్ గౌడ్

**మేడ్చల్ విశాలభారతి:** బీజేపీ జాతీయ నాయకులు హన్మకొండ మాజీ పార్లమెంట్ సభ్యులు చాడ సురేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా జూబ్లీహిల్స్ లోని చాడ సురేష్ రెడ్డి నివాసంలో వారిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు గౌరవం జగన్ గౌడ్. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, మేడ్చల్ మండల బిజెపి కార్యదర్శి మహేష్, బిజెపి నాయకులు బాలకృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ కెమిస్ట్రీ విభాగం హెడ్ గా ప్రో.బి.మనోహర్

**ప్రస్తుతం ఔటా అధ్యక్షుడుగా ప్రో.మనోహర్, పలువురు సత్కారం**



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళశాల కెమిస్ట్రీ విభాగం ( రసాయనిక శాస్త్రం ) నూతన హెడ్ ప్రో.బి.మనోహర్ నియమితులయ్యారు. అయిన బాధ్యతలు స్వీకరించారు. ప్రో.మనోహర్ గతంలో మీర్జాపూర్ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ గా, పనిచేశారు.ప్రస్తుతం ఓయూ ఔటా అధ్యక్షుడు పనిచేస్తున్నారు. గతంలో ఔటా ట్రెజరర్ గా, ప్రధాన కార్యదర్శి గా, సేవాలు అందించారు. అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా వారి పక్షన ఉద్యమిస్తున్నారు. విభాగం అభివృద్ధి ని అధ్యాపకుల సహాయం తో బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పలువురు అధ్యాపకులు,విద్యార్థులు, ఔటా సభ్యులు ప్రో.మనోహర్ ను ఘనంగా సన్మానించారు.



# బిజెపికి ప్రఫూల్ రాంరెడ్డి రాజీనామా

**ముషీరాబాద్,విశాల భారతి:** నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ప్రఫూల్ రాంరెడ్డి బిజెపి పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుధవారం చిక్కడపల్లిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి తన రాజీనామా లేఖను సమర్పించినట్లు వివరించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో బిజెపి కార్పొరేటర్ల గెలుపులో ఎంతో కృషి చేశానని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎన్నో నామినేటెడ్ పదవులు చివరికి పార్టీ పదవులు ఏది కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిలో ఉంటే సరైన న్యాయం జరగదని తెలుసుకొనే పార్టీకి రాజీనామా చేశానన్నారు. తన సహచర కార్యకర్తలు నాయకులతో చర్చించి మరో రెండు మూడు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

# ‘ప్రజల్లో ఉండాలి.. పిలిస్తే పలకాలి’





- అదే ఆచరిస్తూ ఎల్బీనగర్ ను అభివృద్ధి చేస్తున్నా..
- ఎమ్మెల్యే , బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- మళ్లీ ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపు

**ఎల్బీనగర్, విశాల భారతి:** ‘ఎల్బీనగర్‌నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాను.. మరొక్కసారి ఆశీర్వదించండి’ అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. బుధవారం చంపాపేట్ డివిజన్ లోని ఉదయ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో చుట్టుపక్కల కాలనీవాసుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికే.. కాలనీలు అతలాకుతలమయ్యేవని, సుధీర్ రెడ్డి చొరవతో ఎస్ ఎన్‌డీపీ నాలాలు ఏర్పాటు చేసి వరదనీరు పోవడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఇప్పుడు ఎంత పెద్ద వరద వచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేవని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మా మద్దతు సుధీర్ రెడ్డి కే ఉంటుందని ప్రకటించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ పనులకు పలువురు కాలనీవాసులు అభ్యంతరం తెలిపారని, అయినా వెనుకంజ వేయకుండా ప్రముఖ కన్సల్టెంట్స్ సభ్యులను కలిసి ఎత్తు పల్లాలు సరిచూపెట్టి ఎస్ ఎన్‌డీపీ పనులు సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేశానన్నారు. ప్రజాసేవ చేయడమే తన లక్ష్యం అని సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని తెలిపారు. నాయకుడు అంటే ‘ప్రజల్లో ఉండాలి, ప్రజలు పిలిస్తే పలకాలి’ అనే నినాదాన్ని తాను ఆచరిస్తూ పనిచేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, కుంట్లూర్ వెంకటేశ్ గౌడ్, ఓరుగంటి వెంకటేశ్ , కృష్ణమాచారి, డివిజన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, ఎల్బీనగర్‌బీఆర్ఎస్‌యూత్‌లీడర్ రవి ముదిరాజ్, ముద్ద కళ్యాణ్, శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

### రాక్‌టౌన్‌కాలనీలో సుధీర్‌రెడ్డి మార్నింగ్‌వాక్

**ఎల్బీనగర్, విశాల భారతి:** నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ లో బుధవారం ఉదయం ఎల్బీనగర్ఎమ్మెల్యే, బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మార్నింగ్‌వాక్‌చేశారు. కాలనీలోని పార్కులో వాకర్స్ మెంబర్లను కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ తమ మద్దతు సుధీర్ రెడ్డి కి తప్పకుండా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పార్క్ గతంలో కోర్ట్ కేసులో ఉండడం వల్ల మీకు కొన్ని ఇబ్బందులు వచ్చినా పరిష్కరించానని గుర్తు చేశారు. ఇలా నియోజకవర్గంలో చాలా పార్కులను అభివృద్ధి చేశానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి మీ సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెరుకు ప్రశాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, మహేష్ రెడ్డి, మాధవ రెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, వినోద్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కృష్ణ మోహన రెడ్డి, నిరంజన్ రెడ్డి మరియు చుట్టుపక్కల వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ను నమ్మితే మనకూ కర్ణాటక కష్టాలే..

- కాంగ్రెస్ గ్యారెంటీలకు మోసపోవద్దు.
- ఎన్నికల్లో ఆగమాగం కావద్దు.
- ఆలోచించి అభివృద్ధి చేసిన పార్టీకి ఓటు వేయండి.
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్.

**షాద్ నగర్ విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారంటీల హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ హామీలను విశ్వసించి గెలిపిస్తే అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని, కాంగ్రెస్ పార్టీ నమ్మితే కర్ణాటక కష్టాలే మనకు వస్తాయని, ఆ పార్టీ అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. షాద్నగర్ నియోజకవర్గం చౌలపల్లి, మీనమోనిపల్లి, భోదనంపల్లి,లేమామిడి,తుర్కలపల్లి,గాంధీశంకర్ పల్లి పల్లి,నాణ్యతండా, నిర్దవెల్లి, శ్యామ్ రావు తండా, లింగం ధన,తొమ్మిదిరేకుల గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలకు విచ్చేసిన అంజయ్య యాదవ్ కు మహిళలు, యువత పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కష్టాలుతెలిసినవాడు కనుకనే వారికి అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అండగా ఉంటున్నాడని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమపథకాల ఫలాలు అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వంకు అండగా కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బిజెపి పాలిత ప్రాంతాలలో ఎక్కడ అమలు చేయడం లేదని, వారి కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చారు. మాకు ఒక్క సారి అవకాశం ఇవ్వండి అంటున్న ప్రతిపక్ష కాంగ్రెస్ కు 9సార్లు అవకాశం ఇస్తే ఏమి చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు.కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని, మూడోసారి ప్రజలు బిఆర్ఎస్ కే పట్టం కట్టాలని కోరారు.అప్పుడే తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకోగలమన్నారు. ఆయా కార్యక్రమాలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్ రెడ్డి,నాయకులు మురళీధర్ రెడ్డి,జగదీశ్వర్ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్,నారాయణరెడ్డి ,రాంబల్ నాయక్,తలసాని వెంకటరెడ్డి,శ్రీశైలం గౌడ్,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,అంజిరెడ్డి,జమాల్ ఖాన్,బాలరాజ్ గౌడ్,పల్లాటి కృష్ణయ్య,పల్లె నర్సింగ్ రావు,యారం శేఖర్ రెడ్డి,మల్లేష్ యాదవ్,వేణుగోపాలాచారి, తిరుమల్ రెడ్డిశ్రీనివాస్, పిప్పల్ల శేఖర్,తోట వెంకటేష్,ప్రేమ్ కుమార్ గౌడ్ ,లింగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి



**మేడిపల్లి,విశాలభారతి:** శాసనసభ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం పీర్జాదీగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలు పారదర్శకంగా జరగడం లేదని ఎన్నికలలో ఏలాంటి ప్రలోభాలు లేకుండా చూడాలని ఎన్నికల సంఘం ఏలాంటి పక్షపాతం లేకుండా చూడాలని ఎన్నికల నియమావళిని రూపొందించిందని కానీ మేడ్చల్ జిల్లా పీర్జాదీగూడ లో మాత్రం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిబంధనలు అడుగడుగునా ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని వాపోయారు.మేడిపల్లి కేంద్రంగా ఉన్న కొన్ని త్రి స్టార్ హోటల్స్ ను బినామిల పేరుతో బుకింగ్ చేసుకోని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు గాను అడ్డాగా మార్చుకున్నారని అన్నారు అంతేకాకుండా డివిజన్ల లో ఉన్న కొన్ని కాలనీల్లో మందు,విందు ఏర్పాటు చేస్తూ మంత్రి కోడలు ప్రీతి రెడ్డితో పాటు, మేయర్, కార్పొరేటర్ అడ్డంగా దొరికారాని అయిన అధికారులు కొందరిపైనే కేసులు నమోదు చేసి అసలు వారిని వదిలివేశారని అన్నారు.ప్రస్తుతం రోజు వారీగా కాలనీల వాసులను ప్రలోభాలకు గురి చేయడానికి ఫంక్షన్ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నిజంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకి ప్రలోభాలు అంటు మండిపడ్డారు.ఇప్పటికైన అధికారులు ఇలాంటి వాటిని అరికట్టాలని కోరారు.



# మయోర కంపెనీ ముందు ధర్నా నిర్వహించిన బీఆర్ టియూ నాయకులు సంబు ప్రభాకర్

- యూనియన్ కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం దారుణం
- మయోర కంపెనీ ముందు ధర్నా నిర్వహించిన
- బీఆర్ టియూ నాయకులు సంబు ప్రభాకర్
- కంపెనీ యజమాన్యం కార్మికుల హక్కులను భంగం కలిగించదు

**మేడ్చల్ ,విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మోయార ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికులు తీసుకోవడం పట్ల కంపెనీ మేనేజ్మెంట్ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్న కార్మికులు. కంపెనీ లో పని చేస్తున్న బీఆర్ టియూ యూనియన్ కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం తగదని మేడ్చల్ జిల్లా బీఆర్ టియూ అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ యాజమాన్యం తీరును మార్చుకోవాలని లేదంటే కార్మికులతో కంపెనీ ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆద్వర్యంలో కంపెనీ ముందు కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం మయోరా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు బీఆర్ టియూ యూనియన్ లో చేరడం జరిగిందని కంపెనీ మేనేజర్ వీరభద్రరావు, కంట్రీ హెడ్ జోసఫ్ అజయ్ లు బీఆర్ టియూ లో చేరిన కార్మికులను విధుల పరంగ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారుని యూనియన్ సభ్యులపై అక్రమంగా భౌతికంగా దాడులు చేయిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్నేహితులతో మాట్లాడిన మాటలను దొంగచాటున విని, వాటిని యాజమాన్యం దృష్టిలో పెట్టుకొని కార్మికులపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారన్నారని. గత సంవత్సరం 2022 కార్మికులకు రావాల్సిన కేపిఐ బోనస్ మూడు శాలరీలో సంతకం చేయించుకుని రెండు శాలరీలు మాత్రమే ఇచ్చారన్నారు. మేనేజ్మెంట్ తో ఈ విషయమై అడిగితే దిక్కున్న చోట చెప్పుకోమని దురుసుగా సమాదానం చెప్తున్నారన్నారు. ఇకనైనా యాజమాన్యం స్పందించి కార్మికులకు వేధించడం మానడం లేదంటే ముమ్మందు బీఆర్ టియూ యూనియన్ తరపునా కార్మికుల పక్షాన నిలబడి కంపెనీ ముందు ధర్నా చేసేందుకైనా సిద్దమని హెచ్చరించారు. కార్మికుల హక్కులను కాలరాసే ఎవరినైనా విడిచి పెట్టేది లేదని ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ టి యూ జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బాల మల్లేష్, నరసింహ, ఆర్గనైజర్ సెక్రెటరీ బి శ్రీను, జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, మహేష్, ట్రెజరర్ సిహెచ్ ప్రసాదరావు, మురళి, వెంకటరావు, ధర్మారావు, మహేష్, వీరాంజనేయులు, స్వామి, జాంగిర్, అహ్మద్, వినోద్, హనుమంతు, శ్రావణ్ కుమార్, లక్ష్మణ్, కృష్ణారావు, సింహాచలం, వెంకటరమణ, నాగేశ్వర్, సురేన్, సురేష్, శ్రీకాంత్, వెంకటయ్య, బాలకృష్ణ, వీరాంజనేయులు, రమేష్, మురళి, రాజేందర్, జేజేశ్వర్, నాగార్జున రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాదరావు, ఎస్ కే బాబా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్,విశాలభారతి:**గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసరగాడి కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను మంత్రి మల్లారెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాసరగడి కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ కూడా లేవని గత ప్రభుత్వంలో కరువుతో కొట్టుమిట్టాడిన రైతులు ప్రజలు కులవృత్తుల దారులు సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు డాక్టర్ మండల అధ్యక్షుడు సంజీవ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకార్, కౌన్సిలర్ బేరి బాలా రాజు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో జోరుగా సాగుతున్న చేరికలు

- **గులాబి కండువాలు కప్పుకున్న కొడకంచి ప్రజా ప్రతినిధులు, నాయకులు**
- **స్వాగతం పలికిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిన్నారం మండలం కొడకంచి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్, మాజీ సర్పంచ్ పెంటా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ రావు తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. దశాబ్ది కాలంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని 9వేల కోట్లతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చి దిద్దామని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీనీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ శివరాజ్, పార్టీ అధ్యక్షులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎగ్జిట్ పోల్స్ ప్రసారాలు, ప్రచురణలపై నిషేధం

**ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్, విశాలభారతి:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ ప్రసారాలు, ప్రచురణలపై ఎన్నికల సంఘం నిషేధం విధించిందని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ ప్రభావం ఎన్నికలపై పడే అవకాశమున్నందున ప్రజా ప్రాతినిధ్యం చట్టం -1951 లోని సెక్షన్ 126ఎ ప్రకారం ఎలాంటి ఎగ్జిట్ పోల్స్ నిర్వహించరాదని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురణలు, , ప్రసారాలు చేయరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 7 గంటల నుండి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 6. 30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ పై ప్రసారాలు, ప్రచురణలపై నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరం



గా రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని ఎన్నికల సంఘం పేర్కొందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# హైదరాబాద్ జిల్లాలో నామినేషన్లను స్వీకరించే ఆఫీసర్లు వీరే..

**జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్**

**విశాల భారతి, హైదరాబాద్:** నవంబర్ 3 నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో ని 15 నియోజకవర్గాల్లో నియమించిన ఆర్వోలు నామినేషన్లు స్వీకరిస్తారని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ తెలిపారు. బుధవారం ఆయన 3న ప్రారంభమయ్యే నామినేషన్లను స్వీకరించే ఆఫీసుల అడ్రస్ వివరాలు వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

1. ముషీరాబాద్ నియోజకవర్గానికి జీహెచ్ఎంసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న లక్ష్మినారాయణ (95501 47479) ను ఆర్వోగా నియమించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని ముషీరాబాద్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. ముషీరాబాద్ తహశీల్దార్ గా పనిచేస్తున్న వెంకటలక్ష్మి (94408 15881) ను ఏఆర్వోగా నియమించారు.
2. మలక్ పేట్ నియోజకవర్గానికి హైదరాబాద్ కలెక్టరేట్ భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న వెంకట ఉపేందర్ రెడ్డి (9951865584) ను ఆర్.ఓ గా నియమించారు. నల్గొండ క్రాస్ రోడ్ లోని మలక్ పేట్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. సైదాబాద్ తహశీల్దార్ గా పనిచేస్తున్న జయశ్రీ (9440815883) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
3. అంబర్ పేట్ నియోజకవర్గానికి హైదరాబాద్ కలెక్టరేట భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న అపర్ణ (9618877044) ను ఆర్.ఓ గా నియమించారు. అంబర్ పేట్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. అంబర్ పేట్ తహశీల్దార్ గా పనిచేస్తున్న బిక్షపతి (9440815871) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
4. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గా పని చేస్తున్న వెంకటేష్ దొత్రె (7842452571) ను ఆర్.ఓ గా నియమించారు. ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. షేక్ పేట్ తహశీల్దార్ గా పనిచేస్తున్న అనితారెడ్డిని ఏ.ఆర్.ఓ గా నియమించారు.
5. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ ఆర్.డి.ఓ గా పనిచేస్తున్న టి.రవి (9440815891) ను ఆర్.ఓ గా నియమించారు. జూబ్లీహిల్స్ లోని షేక్ పేట్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. ఖైరతాబాద్ తహశీల్దార్ గా పనిచేస్తున్న మొహమ్మద్ నయీమ్ ఉద్దీన్ (9440815879) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
6. సనత్ నగర్ నియోజకవర్గానికి హెచ్.ఎం.డి.ఏ ఎస్టేట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న బి.కిషన్ రావు (7337055563) ను ఆర్.ఓ గా నియమించారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం మూడవ అంతస్తులో మారేడ్ పల్లి సిటీ సివిల్ కోర్టు కాంప్లెక్స్ లో నామినేషన్లను స్వీకరిస్తారు.. బేగంపేట డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న శంకర్ (9154295263) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
7. నాంపల్లి నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న లావణ్య (9440815892) ను ఆర్.ఓ గా నియమించారు. ఆసీఫ్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. ఆసీఫ్ నగర్ తహశీల్దార్ గా పనిచేస్తున్న ఎస్. జ్యోతి (9440815873) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
8. కార్వాన్ నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా స్పెషల్ ఎగ్జిక్యూటివ మెజిస్ట్రేట్ కొమురయ్య (9440815892/9182926955) ను ఆర్.ఓ గా నియమించారు. లంగర్ హౌస్ లోని గోల్కొండ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. గోల్కొండ తహశీల్దార్ గా పనిచేస్తున్న అహల్య (9985199770) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
9. గోషామహల్ నియోజకవర్గానికి హెచ్.ఎం.డి.ఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న వి.విక్టర్ (9866679319) ను ఆర్.ఓ గా నియమించారు. ఆబిడ్స్ జిహెచ్ఎంసి పార్కింగ్ కాంప్లెక్స్ నాలుగో అంతస్తులో నామినేషన్లను స్వీకరిస్తారు. నాంపల్లి తహశీల్దార్ గా పనిచేస్తున్న ఎం.ప్రేమ్ కుమార్ (9440815882) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
10. చార్మినార్ నియోజకవర్గానికి చార్మినార్ జోనల్ కమిషనర్ గా పనిచేస్తున్న టి.వెంకన్న (9618249933) ను ఆర్.ఓ గా నియమించారు. మొఘల్ పుర జిహెచ్ఎంసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ మొదటి అంతస్తులో నామినేషన్లను స్వీకరిస్తారు.. చార్మినార్ తహశీల్దార్ గా పనిచేస్తున్న నిహారిక (9440815876) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
11. చాంద్రాయణ గుట్ట నియోజకవర్గానికి హైదరాబాద్ ఆర్.డి.ఓ గా పనిచేస్తున్న ఎం. సూర్యప్రకాశ్ (9440815890)ను ఆర్.ఓ గా నియమించారు. ఇంజన్ బౌలి ఫలక్ నూమా పోలీస్ స్టేషన్ పక్కన చాంద్రాయణ గుట్ట తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. బండ్లగూడ మండలం తహశీల్దార్ గా పనిచేస్తున్న జయమ్మ (9550815875)ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
12. యాకత్ పుర నియోజకవర్గానికి హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న ఇ. వెంకటచారి (9948168481) ను ఆర్.ఓ గా నియమించారు. చంపాపేట్ తహశీల్దార్ కార్యాలయం, సైదాబాద్ నామినేషన్లను స్వీకరిస్తారు.. హైదరాబాద్ ఆర్.డి.ఓ గా పనిచేస్తున్న కృష్ణ కుమార్ (9440815854) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
13. బహదూర్ పుర నియోజకవర్గానికి హైదరాబాద్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న దశరత్ సింగ్ (9948168481) ను ఆర్.ఓ గా నియమించారు. బహదూర్ పుర తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు. బహదూర్ పుర తహశీల్దార్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ గౌడ్ (9440815874) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
14. సికింద్రాబాద్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ డిప్యూటీ కలెక్టర్ ఎస్టేట్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఎస్.ఎల్లారెడ్డి (9989229215) ను ఆర్.ఓ గా నియమించారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, సిటీ సివిల్ కోర్టు ఎస్టేట్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారు.. సికింద్రాబాద్ తహశీల్దార్ గా పనిచేస్తున్న పాండు నాయక్ (9440815884) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.
15. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీ.ఈ.ఓ మధుకర్ నాయక్ 7288066777) ను ఆర్.ఓ గా నియమించారు. సికింద్రాబాద్ ఎస్.పి రోడ్ కోర్టు హౌస్ కాంపౌండ్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం లో నామినేషన్లను స్వీకరిస్తారు. తార్నాకలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.ఎస్.పి గా పనిచేస్తున్న వసంత కుమార్ (9381806137) ను ఏ.ఆర్.ఓ గా నియమించారు.

## 'బీఆర్ఎస్‌కు ప్రజల బ్రహ్మారథం'

**తుర్కయంజాల్, విశాలభారతి :** ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుకోసం ప్రచారం ముమ్మరం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 12వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న డీసీసీబీ ఉపాధ్యక్షుడు కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలిపించాలని, కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరామన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో నాలుగోసారి కిషన్‌రెడ్డి విజయం తథ్యమని, కిషన్‌రెడ్డికి మంత్రి పదవి రాబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, ఆర్ల కృష్ణ, కొంతం యాదిరెడ్డి, మేతరి అశోక్, నల్లవెల్లి నిరంజన్‌రెడ్డి, వస్పరి బాబయ్య,



మేతరి శంకర్, రఘు, సుధాకర్, శ్రీశైలం, బి.శ్రీను, రవి, కె.దాసు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలు సరికాదు

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి గర్హనీయం
- కాంగ్రెస్, బీజేపివి రెచ్చగొట్టే రాజకీయాలు
- దాడులు చేస్తే ప్రతిఘటన తప్పదు
- పటాన్ చెరు ప్రగతిని పరిగెత్తించాం
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ శ్రీ భూపాల్ రెడ్డి



**పటాన్ చెరు(రామచంద్రాపురం)విశాలభారతి** హత్య రాజకీయాలు సరైనవి కావని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండిస్తూ రామచంద్రపురం లోని లక్ష్మీ గార్డెన్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రచారంలో ఉన్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై పకడ్బందీ ప్లాన్ తోనే దాడి జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నాయని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అడిగే హక్కు అందరికీ ఉందని, దుబ్బాకలో కొత్తా ప్రభాకర్ రెడ్డి పై దాడి దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గన్మెన్లు లేకుంటే ప్రభాకర్ రెడ్డి పరిస్థితి ఎలా ఉండేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభాకర్ రెడ్డికి 16 యించుల మేర గాయం అయ్యిందని, యశోద ఆసుపత్రిలో 4 గంటలు శస్త్ర చికిత్స జరిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి కోడి కత్తి డ్రామా అంటున్నారని, ఆయన వాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 1991లో మర్రి చెన్నారెడ్డిని దించడానికి 4 వందల మందిని బలితీసుకున్న చరిత్ర కాంగ్రెస్ దని, దాడులు చేయడం, హింసకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని విమర్శించారు.

ఎన్నికల నియమావళి ప్రకారం ఎవరైనా పోటీ చేయవచ్చని, ఓట్లు అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 9 సంవత్సరాల పాలనలో ఎక్కడా కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగలేదని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాకు దాడులకు పాల్పడితే సంస్కృతి నేర్పలేదు, క్రమ శిక్షణ నేర్పించారని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడా జరగడం లేదని, కాంగ్రెస్, బీజేపి పార్టీలో ఎం చేశాయో, ఎం చేస్తారో చెప్పాలని సవాల్ విసిరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు ఏం చేయనున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐలేష్, సత్యనారాయణ, నాయకులు మెరాజ్ ఖాన్, కృష్ణ కాంత్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# తెలంగాణలో బిజెపిదే పాలన..

**ముషీరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వారే ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బద్రీ నారాయణ ఆధ్వర్యంలో బాపూజీ నగర్, గంగపుత్ర కాలనీ, అంబేద్కర్ నగర్, ఎం సి హెచ్ కాలనీ, కళదర్ నగర్ తదితర ప్రాంతాల్లో బిజెపి శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, స్థానిక కార్పొరేటర్ సుప్రియ, నవీన్ గౌడ్, జమాల్పూర్ నందు, కంచి కుమార్, అజయ్, ఆనంద్, లక్ష్మణ్ తదితరులు హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు బిజెపిని కోరుకుంటున్నాందున తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



# మల్కాజ్గిరి బరిలో సాగరం శ్రీధర్

**హైదరాబాద్,విశాల భారతి :** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సాగరం శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం చిలకలగూడ లోని ఫెడరేషన్ కార్యాలయంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫామ్ అందుకున్న సాగరం శ్రీధర్ను ఫెడరేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలిపారు. నియోజకవర్గంలో డ్రైనేజ్ మంచినీటి రోడ్ల సమస్యలు విపరీతంగా ఉన్నాయని స్థానిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తానన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో రైల్వే ఉద్యోగులు పెన్షనర్స్ అత్యధికంగా ఉన్నారని వారితో పాటు ప్రజలతో మమేకమై గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్తాన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఎమ్మెల్యేగా నిలబడడానికి అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు అతివాలే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు డాక్టర్ టి. ప్రభు చరణ్, రాము, కే ఎన్ స్వామి, ట్రెజరర్ ఎన్ఆర్సి రాజు, నర్సింగ్ రావు, మాధవరావు, వేణు, కే అనిల్ కుమార్, కృష్ణ చందర్, గోపాల్ నాయుడు, వెంకటేశ్వర్లు, బాబురావు పాల్గొన్నారు.

# ఓటరు చుట్టూ ఎన్నికల రాజకీయం

- ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి నేతలు హామీల వర్షం
- ఉచితాల వలలో సగటు ఓటర్ ను ఒడిసిపట్టేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్న నాయకులు



**మేడ్చల్, విశాలభారతి:** స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ముచ్చటగా మూడోసారి తమ అనుకూల, సమర్థవంతమైన ప్రజా పరిపాలన అందించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ప్రజలు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ఔనత్యాన్ని కాపాడుకుంటూ, విభజన అంశాల సాధన భుజాన వేసుకుని అభివృద్ధి కోసం పని చేసే పాలక ప్రభుత్వం కోసం తెలంగాణ ప్రజలు అన్వేషణలో ఉండగా ప్రధాన పార్టీల నేతలు మాత్రం ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యరోపణలతో పొలిటికల్ వేడిని పుట్టిస్తున్నారు. దీనికి తోడు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా పార్టీల నేతలు హామీల వర్షం కురిపిస్తూరూ. ఈ క్రమంలో మారుతున్న రాజకీయ సమీకరణాలను పార్టీలు గమనిస్తూ అమలుకాని హామీలను మేనిఫెస్టో రూపంలో ప్రకటిస్తూ ఓటర్ ను గజిబిజి గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఉచితాల వలలో సగటు ఓటర్ ను ఒడిసిపట్టేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నరూ. అభ్యర్థుల ఎంపిక కసరత్తు ఓవైపు కొనసాగిస్తూనే మరోవైపు జనంలో తమ వాణి, బాణిని వినిపించడానికి సిద్ధమవుతున్నా పార్టీలు. ఈ క్రమంలో అధికారం చేపట్టేందుకు పార్టీలు హామీలు గుప్పిస్తూ ఓటర్ ను ప్రసన్నం చేసుకునేందుకు మల్లగుల్లాలు పడుతుండగా ప్రధాన పార్టీలు సైతం శ్రమించక తప్పడం లేదు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రధాన పోటీతో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న పార్టీలు, కుల రాజకీయాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ తెచ్చింది మేమేనని బీఆర్ఎస్..! ఇచ్చింది మేమని కాంగ్రెస్..! సహకరించింది మేమే అన్న నినాదాలతో బీజేపీ పార్టీ..! ప్రజల ముందుకు వస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధి పరంగా గత తొమ్మిదేళ్లుగా ఎవరు ఏ మేరకు పని చేశారు. ఇంకా జరగవలసిన దానికి ఎవరు సమర్థులు అన్న అంశంపై రాష్ట్ర ప్రజల అన్వేషణ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల నిలదొక్కుకోవడానికి సమర్థవంతమైన పాలక వ్యవస్థను నిర్మించుకోవల్సి వుంది. పార్టీలు కుమ్మరిస్తున్న హామీలు ఓటరును ఆకర్షించినా తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత తమపైనే ఉందని తెలంగాణ ప్రజానికం భావిస్తున్నది. అధికారమే అంతిమ ఫలితంగా ప్రధాన పార్టీలు జనంపై హామీల జల్లులు కురిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలు కొన్ని ప్రజాదరణ పొందగా మరికొన్ని అనర్థాలకు దారి తీస్తున్నాయి. ఇంకా పోటీ పడి పార్టీల నేతలు హామీలు ఇవ్వడం గమనార్హం. ఓటు రాజకీయం ఎన్నికల రణరంగంగా మారి భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో అన్న ఆందోళన మేధావుల్లో వ్యక్తం అవుతుంది. విభజన అంశాలను సాధించుకోవడం, పరిశ్రమలు, ఐటీ రంగ పెట్టుబడులను ఆకర్షించడం, వ్యవసాయం, ఇతర వృత్తులను ప్రోత్సహించి ఉత్పత్తులను, ఉత్పాదకతను పెంపొందించడం, శాంతిభద్రతలు, విద్య, వైద్యం, సంక్షేమం ప్రజలకు సమకూర్చడం లాంటి బాధ్యతలు కలిగిన ప్రభుత్వ ఎంపికపై తెలంగాణ ప్రజలు కసరత్తు చేయడం అనివార్యం.

కుల రాజకీయాలు ఎత్తుగడలు :

గతంలో ఎన్నడూ లేనంతగా కుల రాజకీయాలకు పార్టీలు ఆద్యంపోస్తున్నాయి. ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో కుల రాజకీయాలు ప్రధానంగా మారినట్లు తెలుస్తుంది. బీసీ వర్గానికి సీట్ల కేటాయింపులో ఏ పార్టీ తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆ వర్గాల నుండి ఆందోళన వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ముదిరాజులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి తెరలేపిన విషయం తెలిసిందే. ఆ కమ్యూనిటీలో రాజకీయ చైతన్యం పెరగడంతో రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాల్లో ముదిరాజులు బలనిరూపణకు దిగుతున్నారు. కామారెడ్డి, గజ్వేల్ తో పాటు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ముదిరాజుల ఆత్మగౌరవ సభలను విజయవంతంగా నిర్వహించారు. ఇంకా పలు జిల్లా కేంద్రాల్లో ముదిరాజుల ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసి ముదిరాజులకు తగిన ప్రాతినిధ్యం ఇచ్చిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేయడం గమనార్హం. బీసీల్లో ముదిరాజులు, కుర్మలు, కమ్మరి, కుమ్మరి జనాభాపరంగా అధికంగా ఉన్నా సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తమవుతుంది. దీంతో వచ్చే ఎన్నికల్లో బీసీల సపోర్ట్ ఏ పార్టీకి ఉంటుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. చివరికి ఓటర్ ఎటువైపు మొగ్గు చూపుతాడు ఏ పార్టీని ఎంచుకుంటాడు అన్నది ప్రస్తుతానికి మిలియన్ డాలర్ల ప్రశ్న.

# కొల్లూరి వెంకటేష్ కి ఓయూ డాక్టరేట్..



ఎమ్మార్పీఎస్ ఘనంగా సన్మానం..

**హైదరాబాద్,విశాల భారతి:** వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో 83వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది.ఈ స్నాతకోత్సవంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకటేష్ పిహెచ్డి పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం విద్యానగర్ లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ పట్టా అందుకున్నందుకు కొల్లూరు వెంకటేష్ ను ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించారు. అనంతరం కొల్లురి వెంకటేష్ మాట్లాడుతూ నాకు సహకరించిన విద్యార్థి నాయకులు, ఎంఆర్పిఎస్ నాయకులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, చందు, జీవన్, శ్యాం రావు, రాములు, ఉప్పలయ్య, కొండ్రు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.